www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

UDYAM - TS-25-0027265

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియెజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.
944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 47 | ఆదివారం 27 జూలై 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04

## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ



- 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే
- ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం
- మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు
- ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం


# కార్ రిపేర్ సాధ్యమేనా?

## స్టూడెంట్స్ వింగ్ వర్సెస్ జాగృతి

- పోటాపోటీగా ఒకే రోజూ శిక్షణా తరగతులు, వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం పార్టీలో తీవ్ర గందరగోళంగా తయారైందంట
- బీఆర్‌ఎస్‌లో ఆధిపత్యపోరు జాగృతి వర్సెస్ బీఆర్‌ఎస్వీగా మారిందా అనే చర్చ స్టార్ట్ అయిందట.
- రెండు విభాగాలు వేర్వేరు అంశాలపై పోటాపోటీ శిక్షణా తరగతులకు సిద్ధమవ్వడం పార్టీ శ్రేణులను కన్‌ఫ్యూచన్‌లోని నెడుతోందంట

హైదరాబాద్

కారు పార్టీని తిరిగి రేసులోకి తీసుకురావాల్సిన పార్టీ ముఖ్యనేతలు, అందులోనూ కల్వకుంట్ల వారసులు వ్యవహరిస్తున్న తీరు బీఆర్‌ఎస్ వర్గాకు అసలు మింగుడుపడటం లేదంట? తాజాగా కవిత జాగృతి వర్సెస్ పార్టీ అనుభంద సంస్థ బీఆర్‌ఎస్వీ. పోటాపోటీగా ఒకే రోజూ శిక్షణా తరగతులు, వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం పార్టీలో తీవ్ర గందరగోళంగా తయారైందంట. జాగృతి వర్సెస్ బీఆర్‌ఎస్ గా మారిన ఆధిపత్యపోరు. బీఆర్‌ఎస్‌లో ఆధిపత్యపోరు జాగృతి వర్సెస్ బీఆర్‌ఎస్వీగా మారిందా అనే చర్చ స్టార్ట్ అయిందట. రెండు విభాగాలు వేర్వేరు అంశాలపై పోటాపోటీ శిక్షణా తరగతులకు సిద్ధమవ్వడం పార్టీ శ్రేణులను కన్‌ఫ్యూచన్‌లోని నెడుతోందంట. . - మిగతా3లో





# రెండురోజులు భారీ వర్షాలు

- హెచ్చరించిన వాతావరణశాఖ..!
- బంగాళాఖాతంలోని డాల్టన్‌గంజ్ (జార?ండ్)కు 80 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం
- ఉత్తర ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చిమ దిశగా కదులుతూ ఈ నెల 27 నాటికి అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశాలు
- రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు






## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా

- సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరా
- ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించా
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

# జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు

- కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోంది
- జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ ఉద్ఘోద
- నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి
- దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయి
- దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం



హైదరాబాద్

నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు - మిగతా3లో

## కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి



- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్ హయాంలో సంక్షేమంలో స్వర్ణయుగంలా మారింది
- 73 వేల కోట్లు రైతుబంధు రూపంలో అన్నదాతలకు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే
- బీఆర్‌ఎస్ పాలనలో మోదీ సర్కార్ మనల్ని ఎంతో ఇబ్బంది పెట్టింది
- ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం
- మేడిగడ్డ బరాజ్‌పై కూడా కాంగ్రెస్ వాళ్లు కుట్రలు చేశారు


హైదరాబాద్

కేసీఆర్ హయాంలో సంక్షేమంలో స్వర్ణయుగంలా మారిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 73 వేల కోట్లు రైతుబంధు రూపంలో అన్నదాతలకు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్‌ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్‌ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా - మిగతా3లో



## హిరాకుడ్ జలాశయానికి వరదపోటు

- ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగులు
- జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు
- సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల



## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం

- 20 వాహనాలు ఢీ
- ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయాలు
- ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు
- 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

## కాంగ్రెస్ కులగణన బూటకం

- గతంలో ఎమ్మెల్సీగా గెలిపించిన పాలమూరు ప్రజలకు రుణపడి ఉంటా
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది బీసీలను మోసం చేయటమే

మహబూబ్ నగర్

కాంగ్రెస్ చేపట్టిన కులగణన బూటకమని విమర్శించారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది బీసీలను మోసం చేయటమేనన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమన్నారాయన. శనివారం, మహబూబ్‌నగర్‌లో - మిగతా3లో



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# సైనికులకు న్యాయసేవ

భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనున్నారు. 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారతీయ సైనికులకు సాయం చేయనున్నారు. సొంత ఊళ్లకు దూరంగా దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, తమ కుటుంబ సభ్యులు కొన్నిసార్లు స్థానికంగా న్యాయపరమైన వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దాంతో దేశం కోసం సుదూర ప్రాంతాల్లో పోరాడుతున్న సైనికులు స్వగ్రామాలకు రావడం కష్టంగా మారుతుంది. అలాంటివారికి, తమ కుటుంబ సభ్యులకు న్యాయసేవ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ శ్రీనగర్‌లో జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ సదస్సులో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈమేరకు నిర్ణయం తీసుకోవడం సైనికులకు ఎంతో వెసులుబాటు కల్పిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో సాయుధ దళాలు చేసిన త్యాగాలను చూసి తీవ్రంగా చలించిపోయానని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. న్యాయవ్యవస్థ వారి శ్రేయస్సుకు మరింత ప్రత్యక్షంగా దోహదపడే మార్గాలను అన్వేషిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు.



**ఈ కార్యక్రమం ఉద్దేశం..**

సైనికులు విధుల్లో ఉన్నప్పుడు అపరిష్కృత ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఇతర చట్టపరమైన విషయాల నుంచి ఉపశమనం కలిగించేలా న్యాయసేవ అందిస్తారు.

సైనికులు వృత్తిపరమైన కారణాలతో కోర్టుకు హాజరు కాలేకపోయినా, కోర్టులో కుటుంబాలకు ప్రాతినిధ్యం వహించడానికి నల్సా రంగంలోకి దిగుతుంది.

ఇండియన్ ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఇతర పారామిలటరీ బలగాలు దీని పరిధిలోకి వస్తారు.

ప్యానెల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లకు సులభంగా అందుబాటులో ఉండేలా రాష్ట్రాల్లోని సైనిక్ వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేస్తారు.

కేసు పురోగతిని పర్యవేక్షించడానికి, సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి వీరు తోడ్పాటు అందిస్తారు.

# సరికొత్త మైలురాయిని చేరనున్న ఇస్రో..
# 30న నాసాతో కలిసి తొలిసారిగా నిసార్ మిషన్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో త్వరలో సరికొత్త మైలురాయిని చేరుకోనున్నది. నాసాకు చెందిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఈ నెల 30న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించనున్నది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ సైతం ధ్రువీకించారు. ఈ నెల 30న నిసార్ మిషన్‌ను ప్రయోగించనున్నట్లు తెలిపారు. జులై 30న సాయంత్రం 5.40 గంటలకు ఏపీలోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు నాసా తెలిపింది. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు. భారత్‌కు చెందిన ఇస్రో, అమెరికాకు చెందిన నాసా సంస్థలు సంయుక్తంగా మిషన్‌ను చేపడుతున్నది. ప్రయోగం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**కీలకం కానున్న ఉపగ్రహం..**

అత్యాధునిక టెక్నాలజీతో ఈ శాటిలైట్‌ను రూపొందించారు. దాంతో ప్రయోజనాలు సైతం అదేస్థాయిలో ఉంటాయని ఇస్రో వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూ వాతావరణంలో మార్పులపై అధ్యయనం, సముద్రాలపై అధ్యయనం చేయడంతో పాటు రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కాబోతున్నది. రెండుదేశాలు సంయుక్తంగా కలిసి రూపొందించిన శాటిలైట్‌కు నిసార్‌గా నామకరణం చేశారు. నాసా, ఇస్రో పేర్లు వచ్చేలా ఈ పేరు పెట్టారు. ఈ శాటిలైట్‌ను ఇస్రోకు చెందిన జీఎస్ఎల్వీ రాకెట్ (%+టూఎ-ఫీ%18) మోసుకువెళ్లనున్నది. ఉపగ్రహాన్ని భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలో ప్రవేశపెడుతారు. తొలిసారిగా ఈ శాటిలైట్‌ను సార్ అనే టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందులో రెండురకాల రాడాలు ఉంటాయి. నాసా ఎల్ బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్ రాడార్లు ఉంటాయి. ఇవి దట్టమైన అడవుల్లో సైతం సమాచారాన్ని సేకరిస్తాయి. భూమి పొరల్లో కదలికలతో పాటు భూమిపై తేమశాతాన్ని కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అలాగే, ఉపరితల నీటి వనరుల మ్యాపింగ్, విపత్తు నిర్వహణతో పాటు అనేక కీలకమైన రంగాల్లో సేవలు అందిస్తుందని ఇస్రో తెలిపింది. భూకంపాలు, మంచు




పలకలల్లో మార్పులతో భూమిలో స్వల్ప పగుళ్లను ఈ ఉపగ్రహం గుర్తిస్తుంది.

**త్వరలో బ్లూబర్డ్-2 మిషన్..**

ఎస్ బ్యాండ్ పేలోడ్‌ను ఇస్రో అహ్మదాబాద్‌లోని ల్యాబ్‌లో అభివృద్ధి చేసింది. ఎల్ బ్యాండ్ పేలోడ్‌ను నాసాకు చెందిన జేపీఎల్ అభివృద్ధి చేసింది. రెండింటిని విలీనం చేస్తూ నిసార్ ఉపగ్రహంలో ఉపయోగిస్తున్నారు. ఈ సాంకేతికత, రాడార్ వ్యవస్థ సహాయంతో ఖచ్చితత్వంతో ఫొటోలు తీయొచ్చు. భూమి ఉపరితం హై రిజల్యూషన్ చిత్రాలు ప్రతిరోజు 12 తీస్తుంది. రెండురాడార్లు మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నా ద్వారా డేటాను సేకరిస్తాయి. ఉపగ్రహం 242 కిలోమీటర్ల వెడల్పు, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది. ఈ రెండూ భూమిపై పెరుగుతున్న, తగ్గుతున్న చెట్లు, మొక్కల సంఖ్యను గమనిస్తాయని ఇస్రో తెలిపింది. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ త్వరలోనే ముమ్ముందు పెద్ద మిషన్లు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్లూబర్డ్ 2 మిషన్ అనే వాణిజ్య ప్రయోగం చేపట్టబోతున్నట్లు తెలిపారు. తొలిసారిగా పీఎల్ఎల్వీ ఎల్-1ని ప్రయోగించబోతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రైవేటు పరిశ్రమలు అభివృద్ధి చేస్తున్నాయన్నారు. మోదీ మార్గదర్శకత్వంలో గగన్‌యాన్ మిషన్‌పై పని చేస్తున్నామని.. ఈ ఏడాది జీ-1 రాకెట్‌ను ప్రయోగిఇంచనున్నట్లు తెలిపారు. చంద్రుడిపై మానవయాత్ర గురించి స్పందిస్తూ ప్రధానమంత్రి ఈ ప్రాజెక్టును అధ్యయనం చేయాలని కోరారన్నారు. 2040 నాటికి చంద్రుడిపైకి ఆస్ట్రోనాట్స్‌ను దింపి.. తిరిగి సురక్షితంగా తీసుకురావాలని చెప్పారన్నారు. ఈ విషయంలో పని చేస్తున్నామన్నారు.

# ఇక చాలు.. గాజాలో పని ముగించండి

గాజాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌ను ఉధృతం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్‌ను కోరారు. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ సంస్థ తిరస్కరించింది. ఈ పరిణామంతో రగిలిపోయిన ట్రంప్.. ఆ సంస్థ కథ ముగించాల్సిందేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కాట్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ట్రంప్ మాట్లాడుతూ.. "మా ప్రతిపాదనే తిరస్కరిస్తారా?. వాళ్లకు(హమాస్) ఒప్పందం చేసుకోవాలనే ఆలోచన నిజంగా లేనట్లు ఉంది. వాళ్లు చావాలనుకుంటున్నారేమో. గాజాలో దాడులను ఉధృతం చేయండి. ప్రక్షాళన చేయండి?" అంటూ ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి పిలుపు ఇచ్చారాయన. హమాస్ ఒప్పందానికి సిద్ధంగా లేదు. ఎందుకంటే వారు శాంతికి కాకుండా హింసకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు చివరి బంధీల వద్దకు వచ్చాం. వాళ్లు ఒప్పందం చేయాలనుకోవడం లేదు. వాళ్లను వేటాడాల్సిందే అని ట్రంప్ అన్నారు. ట్రంప్ తరఫున పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్కాఫ్.. ఇజ్రాయెల్- హమాస్ చర్చల నుంచి వెనక్కి తగ్గుతున్నట్లు ప్రకటించారు. ఆ మరుసటిరోజే ట్రంప్ విరుచుకుపడడం గమనార్హం. విట్కాఫ్ ప్రకారం.. ప్రస్తుతానికి ఈ చర్చల నుంచి అమెరికా వెనక్కి తగ్గుతోంది. శాంతి ఒప్పందం పట్ల హమాస్ అంతగా ఆసక్తి చూపించడం లేదు. కొత్త ?వ్యూహం కోసం దోహా నుంచి తిరిగి వాషింగ్టన్ వెళ్తునట్లు తెలిపారాయన. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ పాలనను ముగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. హమాస్ నేత బాసెమ్ నైమ్ మాత్రం, చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి అని పేర్కొన్నారు. విట్కాఫ్




వ్యాఖ్యలు కేవలం ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఒత్తిడి కలిగించేందుకు చేసినవని విమర్శించారు. మరోవైపు.. మధ్యవర్తులు ఖతార్, ఈజిప్ట్ కూడా చర్చలు సానుకూలంగానే సాగుతున్నట్లు చెబుతున్నాయి. చర్చల్లో కొంత పురోగతి సాధించామని, చర్చలు నిలిపివేయడం సాధారణ ప్రక్రియ అని, అమెరికాతో కలిసి కాల్పుల విరమణ కోసం కోసం ప్రయత్నం కొనసాగిస్తామని చెప్పారు. ఇక.. గాజాలో మానవతా సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆహార కొరత, బాలలలో పోషకాహార లోపం, వందల మంది ఆకలితో మరణించడంలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వంటి సంస్థలు తక్షణ సహాయం అవసరం అని హెచ్చరిస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం ఆహారం సరిపడా పంపించామని, ఐరాసనే సరైన పంపిణీ చేయడం లేదని ఆరోపిస్తోంది.

## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా




**దిల్లీ:** తాను రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్ల నాటి అనుభవాలను, ఓ సంఘటనను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గుర్తు చేసుకున్నారు. దిల్లీలో శనివారం నిర్వహించిన సంసద్ రత్న అవార్డుల కార్యక్రమంలో మాట్లాడుతూ.. గతంలో లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ తో తొలిసారి భేటీ అయినప్పుడు ఆయనను స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని, దానికి ఆయన చివాట్లు పెట్టినట్లు వెల్లడించారు. సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని..దానివల్ల ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించానని రిజిజు తెలిపారు. దీంతో ఆగ్రహించిన సోమనాథ్ స్పీకర్‌తో జరుగుతున్న మొదటి సమావేశంలో ఇటువంటి విషయాలు చర్చించడానికి వచ్చారా అని తనను తీవ్రంగా మందలించారన్నారు. నాటి నుంచి అత్యున్నత పదవుల్లో ఉన్న వారి దృష్టికి ఎటువంటి సమస్యలు తీసుకువెళ్లాలి, వారితో ఎలా మాట్లాడాలనే విషయాలను తెలుసుకున్నానని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.

అదే విధంగా ప్రస్తుతం ప్రజలు ఎంపీల వద్దకు వచ్చి వారి వ్యక్తిగత ఫిర్యాదులు, మౌలిక సదుపాయాల కల్పన, చట్టపరమైన సమస్యలు వంటి విషయాలను పరిష్కరించాలని అడుగుతుంటారని అన్నారు. ఎంపీలను కలిసేటప్పుడు ప్రజలు ముఖ్యమైన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే రాజకీయ జీవితంలో ఉన్న వారికి ప్రత్యర్థి పార్టీల నాయకులు శత్రువులు కాదని అన్నారు. ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలందరినీ తాను సహోద్యోగులుగానే భావిస్తానని చెప్పారు.

## హిరాకుద్ జలాశయానికి వరదపోటు

**ఒడిశా, భువనేశ్వర్:** హిరాకుద్ జలాశయంలో వరద నీటి ఉధృతి పెరుగుతుంది. ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది. నీటి మట్టం నియంత్రణలో భాగంగా అంచెలంచెలుగా వరద నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం ఎడమ వైపు 13, కుడి వైపు ఏడు.. మొత్తం మీద 20 గేట్లు తెరిచి వరద నీటిని విడుదల చేస్తున్నారు.

జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తుండగా సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి దృష్ట్యా మిగిలిన గేట్లు తెరిచే విషయం ఖరారు చేస్తారని జల వనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ తెలిపారు. గురువారం నుంచి పలు చోట్ల ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. 15 జిల్లాల 43 మండలాల్లో 50 మిల్లీమీటర్లు పైబడి వర్షపాతం నమోదు అయినట్లు విభాగం సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే నదుల్లో నీటి మట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అన్ని నదుల నీటి మట్టం ప్రమాద సంకేతం దిగువన కొనసాగుతుందని సమాచారం.

## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం



**ముంబై:** వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై పెద్ద ప్రమాదం జరిగింది. 20 వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. సుమారు 16 మంది గాయపడ్డారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంత్రం ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేలోని సొరంగం ప్రవేశద్వారం వద్ద పెద్ద ప్రమాదం సంభవించింది. హైవేలోని లోనావాలా-ఖండాల ఘాట్ వద్ద కంటైనర్ వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. నియంత్రణ కోల్పోయిన ఆ కంటైనర్ ముందున్న ఒక వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో మందున్న పలు వాహనాలు వరుసగా ఢీకొన్నాయి. పలు కార్లతో సహా సుమారు 20 వాహనాలు దెబ్బతిన్నాయి. కాగా, ఈ భారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్‌లలో ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు పోలీసులు, ఎమర్జెన్సీ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ధ్వంసమైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు చాలా శ్రమించారు. వాహనాల రద్దీ తగ్గించడానికి ఇతర మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించారు. కాగా, ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై జరిగిన భారీ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..
## మార్నింగ్ కన్సల్ట్‌లో అత్యధిక రేటింగ్



**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈవిషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు. ఈ ఏడాది జులై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర ఎన్నటికీ మరువలేనిదన్నారు. జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ సాకారమయ్యేది కాదని చెప్పారు. 'జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డు' ప్రదానోత్సవానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో 40 ఏళ్లపాటు ఆయన అజాతశత్రువుగా ఉన్నారని చెప్పారు.

" సమాచారహక్కు చట్టం రావడంలో జైపాల్‌రెడ్డి కృషి ఎంతో ఉంది. సంస్కరణల అమలుకు కూడా ఆయన ఎంతో తాపత్రయపడేవారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం ఎంతో కృషి చేశారు. తెలంగాణ నుంచి పీవీ నరసింహారావు తర్వాత అంతపేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమే. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి గారు పని చేసి, దేశానికే తలమానికమైన పనులు చేశారని చెప్పారు.

అలా అని సోనియాగాంధీ నాతో చెప్పారు

స్వర్గీయ జైపాల్ రెడ్డి గొప్పతనం గురించి చెబుతూ సీఎం రేవంత్ ఇంకా ఏమన్నారంటే.. '1969 లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్ సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డి గారితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి గారు. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై జైపాల్ రెడ్డి ఎక్కువ ఆలోచించేవారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేది కాదు. చర్చ లేకుండానే పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదించేలా జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. జైపాల్ రెడ్డి గారి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియా గాంధీ ఒక సందర్భంలో నాతో చెప్పారు. కాంగ్రెస్ ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదు. ' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.




# కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రతి యూనివర్సిటీలో విద్యార్థులు పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ విద్యార్థుల పోరాట ప్రతిమను దేశం గుర్తించిందని తెలిపారు. తెలంగాణ కోసం ఎంతోమంది అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలు కదం తొక్కాయని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో మోదీ సర్కార్ మనల్ని ఎంతో ఇబ్బంది పెట్టిందని కేటీఆర్ అన్నారు. ఎవరి కోసం ఎదురుచూడకుండా అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపామని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు తిరుగులేకుండా పోయిందని చెప్పారు. అప్పుడు తెలంగాణకు కేంద్రంలోని మోదీ సర్కార్ సహకరించలేదని తెలిపారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని కేసీఆర్ ఎదురుచూడలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 12వ స్థానంలో ఉన్న తెలంగాణను వ్యవసాయంలో అగ్రగామిగా నిలబెట్టామని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. రాష్ట్రంలో జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు అని కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలో హిమాలయాలంత ఎత్తుకు తెలంగాణను కేసీఆర్ తీసుకెళ్లారని పేర్కొన్నారు. నాలుగేళ్లలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు, వేల గ్రామాలకు తాగునీరు అందించామని చెప్పారు. కాళేశ్వరం నుంచి రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసేలా ఏర్పాటు చేశామని వివరించారు. చివరి ఆయకట్టు వరకు నీళ్లిచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో ఒక్కో ప్రాజెక్టు 40 ఏళ్లు కట్టారని తెలిపారు. కానీ ఈ ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్, బీజేపీలు తప్పుడు ప్రచారం చేశాయని మండిపడ్డారు. 80వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుందని.. అసెంబ్లీలో నిలదీయడం తో కాంగ్రెస్, బీజేపీ మాట మార్చాయని తెలిపారు.

### ఎవర్ని ఉరితీయాలి

మేడిగడ్డ బరాజ్‌పై కూడా కాంగ్రెస్ వాళ్లు కుట్రలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు. దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ అంటే.. దుడ్డెను కట్టేయమన్నట్లు బీజేపీ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎక్స్‌పాన్షన్ జాయింట్ల దగ్గర వెడల్పయితే కూలిందని ప్రచారం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ బరాజ్‌లోని 85 పిల్లర్లలో రెండు కొంచెం కుంగితే కూలిందని ప్రచారం చేశారని విమర్శించారు. శతాబ్దాలుగా ఎప్పుడు రానంత వరద వచ్చినా మేడిగడ్డకు ఏం కాలేదని గుర్తుచేశారు. కానీ కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని సీఎం రేవంత్ రెడ్డి రోజూ మాట్లాడతారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కట్టినోళ్లను ఉరితీయాలని అంటున్నారని మండిపడ్డారు. మీలెక్క 40 ఏళ్ల కట్టనందుకు ఉరితీయాలా అని ప్రశ్నించారు. మీలెక్క రైతులకు నీళ్లు ఇవ్వనందుకు ఉరితీయాలా అని నిలదీశారు. ఫ్లోరోసిస్ వ్యాధితో నల్గొండలో పిల్లలు పుట్టకుండా చంపేసినందుకు కాంగ్రెస్ వాళ్లను ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. దశాబ్దాలుగా ప్రాజెక్టులను పడావు పెట్టినందుకు కాంగ్రెస్ నేతల్ని ఉరితీయాలని అన్నారు.

కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. అన్నీ తెలిసే అధికారం కోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీసేస్తే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తుచేశారు. 25 లక్షల కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నమ్మబలికారని అన్నారు. చివరకు అన్ని హామీలు ఎగ్గొట్టి మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

### ఒక్కొక్కరూ ఒక్కో కేసీఆర్‌లా విజృంభించాలి.. కేటీఆర్ పిలుపు

రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కొందరి గొంతులు లేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వాళ్లను అడ్డుకోవడానికి మనకు ఉన్న అస్త్రం సోషల్ మీడియా అని తెలిపారు. ఒక్కొక్కరూ ఒక్కో కేసీఆర్‌లా విజృంభించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మీడియా పేరుతో కొన్ని స్లాటర్ హౌస్‌లు పనిచేస్తున్నాయని మండిప డ్డారు. మీ ముందున్న అన్యాయాన్ని సోషల్ మీడియాలో పెట్టాలని సూచించారు. తెలంగాణలో కాంట్రాక్టులన్నీ చంద్రబాబు కోవర్టులే చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, చంద్రబాబు, మోదీ కలిసి బీఆర్ఎస్‌పై కుట్రలు పన్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఉంటే వాళ్ల ఆటలు సాగవని కుట్రలు చేస్తున్నారని అన్నారు. గోదావరి నికర జలాల్లో తెలంగాణ వాటా 968 టీఎంసీలు రావాలని చెప్పారు. గోదావరి వరద జలాల్లో మన వాటా మనకు రావాలని అన్నారు. బనకచర్లకు వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ చేస్తున్న పోరాటం అభినందనీయమని ప్రశంసించారు. మోదీ జుట్టు తన చేతిలో ఉందని చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తాను చెప్పినట్లు ఆడతాడని చంద్రబాబు నమ్మకమని అన్నారు. ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తాయని రేవంత్ రెడ్డి చెప్పాడని కేటీఆర్ గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కాంగ్రెస్‌కు డైవర్షన్‌కు పనికొస్తుందని తెలిపారు. 20 నెలలైనా గ్యారంటీలు, హామీలపై కాంగ్రెస్ నోరెత్తడం లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీసేస్తే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేశారని తెలిపారు. 25 లక్షల కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నమ్మబలికారని అన్నారు. చివరకు అన్ని హామీలు ఎగ్గొట్టి మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఒక్కో ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేలు బాకీ ఉన్నాడని చెప్పారు. 7 లక్షల ఆడబిడ్డలకు తులం బంగారం బాకీ పడ్డారని అన్నారు. రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. అన్నీ తెలిసే అధికారం కోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు.

### మిత్తితో సహా జవాబు చెబుతాం.. పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. అసలు పోలీసులకు మెదడు ఉందా? చదువుకున్నారా? లేదా అని ప్రశ్నించారు. నల్లబాలు రీట్వీట్ చేసినందుకు 20 రోజులు జైలుకు పంపించారని చెప్పారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్ల లో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయం గా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## 'కాంగ్రెస్ కులగణన బూటకం'

-మొదటిపేజీ తరువాయి

పర్యటించిన రాంచందర్‌రావు.. గతంలో ఎమ్మెల్సీగా గెలిపించిన పాలమూరు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గడం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై దృష్టి సారించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు,. రేవంత్‌రెడ్డికి ఢిల్లీ తిరగటమే సరిపోయిందంటూ ఎద్దేవా చేశారు. భవిష్యతఖ్‌లో పాలమూరు బీజేపీకి అడ్డాగా మారబోతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంత పెద్ద నాయకుడైనా పార్టీనే సుప్రీం అని ఆయన స్పష్టం చేశారు.

## రెండురోజులు భారీ వర్షాలు..

తెలంగాణలో రాగల రెండురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలోని వాయుగుండం డాల్టన్‌గంజ్ (జార?ండ్)కు 80 కిలోమీటర్ల దూరంలో ఉందని.. ఉత్తర ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చిమ దిశగా కదులుతూ ఈ నెల 27 నాటికి అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశాలున్నాయని తెలిపింది. ఈశాన్య అరేబియా నుంచి ఉత్తర ఛత్తీస్‌గఢ్, జార?ండ్ మీదుగా పరిసర ప్రాంతాల మీదుగా వాయుగుండం కేంద్రం వరకు సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఈ క్రమంలో శనివారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాల్లపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం ఆదిలాబాద్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## చేనేత రంగంలో తెలంగాణది ప్రత్యేక స్థానం

**హైదరాబాద్:** మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశించారు. చేనేత, జౌళిశాఖ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేనేత రంగంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందన్న తుమ్మల.. రాష్ట్రానికి చెందిన వివిధ రకాల చేనేత వస్త్రాలను జాతీయ చేనేత దినోత్సవం రోజు ఏర్పాటు చేసే ప్రదర్శనలో ఆయా సంఘాల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యతతో వస్త్రాలను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత రుణ మాఫీ పథకం లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసి.. ఖాతాల్లో నిధులు జమచేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నేతన్న పొదుపు, భరోసా పథకాలను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే 'తెలంగాణ జాగృతి' ఊరుకోదు: కవిత




**కుత్బుల్లాపూర్:** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. "ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యేగానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదు" అని కవిత అన్నారు.

# కార్ రిపేర్ సాధ్యమేనా?

-మొదటిపేజీ తరువాయి

ఒకే రోజూ జాగృతి ఒకవైపు.. బీఆర్ఎస్వీ మరోవైపు కార్యక్రమాలు నిర్వహించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలో ఆధిపత్యపోరు అన్నాచెల్లెళ్ల సవాల్ అన్నట్లుగా మారిందనే చర్చ నేతల్లో నడుస్తోందట. జాగృతి సంస్థను కవిత స్థాపించగా, బీఆర్ఎస్ పార్టీకి అనుబంధ సంస్థగా బీఆర్ఎస్వీ ఉంది?పార్టీకి కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నా?ఒకే రోజు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడంతో పార్టీ కేడర్ లో మాత్రం గందరగోళానికి తెరదీసిందట. విద్యార్థి విభాగం నేతలతో కేటీఆర్ కార్యాచరణ. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, కవిత ఇద్దరు కీలకనేతలు. ఇద్దరూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారసులే? అయినప్పటికీ పార్టీ ఎమ్మెల్సీగా కవిత ఉన్నప్పటికీ సొంత జాగృతి సంస్థ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ జాగృతి ఆధ్వర్యంలోనే కార్యక్రమాలు చేపడుతూ యాక్టివ్ అవుతున్నారు. కేటీఆర్ పార్టీ బలోపేతంపై దృష్టిసారించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ విద్యార్థి విభాగం నేతలను పరిస్థితులకు అనుగుణంగా కార్యక్రమాలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న లీడర్ కార్యక్రమం. అయితే ఒకేరోజూ ఇటు జాగృతి శిక్షణ తరగతులు, అటు బీఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. వేదికలు వేర్వేరు ప్రాంతాలు అయినప్పటికీ ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు కల్వకుంట్ల వారసులు ప్రకటించారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే లీడర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత రెండు సెషన్లుగా నిర్వహించాలని నిర్ణయించారు. మరోవైపు బీఆర్ఎస్వీ సదస్సుకు హరీష్ రావు, కేటీఆర్ తో పాటు ముఖ్య నేతలు హాజరై రెండు సెషన్లలో పాల్గొని మార్గనిర్దేశం చేయనున్నారు. ఇది ఇప్పుడు గులాబీ పార్టీలోనే చర్చకు దారితీస్తుందట. యువత, విద్యార్థులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా కవిత యాక్షన్ ప్లాన్. ఎందుకు ఒకేసారి అన్నచెల్లెలు ఒకే సారిప్రోగ్రాంలను ఫిక్స్ చేశారు? అసలు కారణం ఏంటి? ఒకరు ఒక తేదీలో.. మరొకరు ఇంకో తేదీలో శిక్షణ తరగతులు నిర్వహించవచ్చుకదా? అన్న చర్చ ఇప్పుడు హాట్ హాట్‌గా మారింది. ఆ క్రమంలో అసలు పార్టీలో ఏం జరుగుతుందనేది తెలియక కేడర్ లో అయోమయం నెలకొందట. కవిత యువత, విద్యార్థులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా పక్కా ప్రణాళికలతో జాగ?తిని యాక్టివేట్ చేయాలని చూస్తున్నారు. యువత, మహిళలు, బహుజనులు రాజకీయాల్లో రావాలని ప్రతీ సందర్భంలోనూ పిలుపునిస్తున్నారు. అందులో భాగంగానే జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయశిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. తొలుత రాష్ట్రస్థాయిలో 'లీడర్' పేరుతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు.అయితే ఆ కార్యక్రమాన్ని ఆమె గత నెల 15వ తేదీన ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి జాగృతి ప్రతినిధులు రావాలని పిలుపు నిచ్చారు. ఫాంహౌస్‌కే పరిమితమవుతున్న మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్ ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు. దాంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ పార్టీని నడిపిస్తున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ముఖ్యులందరికీ కేసుల చట్రం బిగుసుకుంటుండటంతో? చిన్నబాస్‌కు పార్టీ నేతల సహకారం కూడా పూర్తి స్థాయిలో లభించడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంద. అయినా తనదైన వ్యూహాలు అమలు చేస్తున్న కేటీఆర్ బనకచర్ల అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను బీఆర్ఎస్వీకి అప్పగిస్తూ తాజా కార్యక్రమానికి రూపకల్పన చేశారు?. విద్యాసంస్థల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం. అందుకు తగ్గట్లుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యచరణ సిద్ధంచేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై జంగ్ సైరన్ మోగించేందుకే ఈ నెల 19 నుంచి విద్యాసంస్థల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 26న ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్ లో బీఆర్ఎస్వీ విభాగం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఆ ప్రోగ్రాం ఉదయం సెషన్ ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభిస్తుండగా? సాయంత్రం సెషన్ లో కేటీఆర్ పాల్గొని దిశానిర్దేశం చేయనున్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో నష్టాలు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని చూస్తున్నారు. పార్టీనే ప్రాణమంటున్న అన్నాచెల్లెలు. కల్వకుంట్ల అన్నాచెల్లెల్లు ఇద్దరూ ఎవరికి వారే పార్టీ తమకు ప్రాణం అంటూనే .. ఎవరికి వారు సొంతంగా యాక్షన్‌ప్లాన్లు ప్రకటించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం




తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం

జమ్మికుంట పట్టణ %ఉ% మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అలాగే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని కోటి %ఉ% సుంకరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల ఫోన్ ట్రాప్ చేస్తున్నాడని క్యాబినెట్ మీటింగ్ జరగకుండా ఢిల్లీలో పంచాయతీ జరుగుతుందని ఆధారాలు లేని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రులను కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడని తన ఆరోపణలు ఎంత మాత్రం నిజం లేదు కౌశిక్ రెడ్డి పేపర్లలో టీవీలలో హైలెట్ కావడం కోసమే ఇలాంటి పదాలను వాడుతున్నాడని తెలంగాణ రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉన్న ఈ రాష్ట్రంలో పాడి కౌశిక్ రెడ్డి ఒక్కడే ఎంత చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు 118 మంది శాసనసభ్యులందరు ఎంతో హుందాగా ఉంటున్నారు. కేవలం కౌశిక్ రెడ్డి ఒక్కడే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు .ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా కేవలం కేసీఆర్ కుటుంబానికి బానిసగా బతుకుతున్నాడని ఈ ప్రాంతంలో ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు పట్టించుకుంటూ ఇన్చార్జి మంత్రి కోటాలో వచ్చే నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే గెలిసిన ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని మరిచిపోయి కేవలం ఆర్భాటాలకు ప్రెస్సులు ఐలెట్ కావడం కోసం పేపర్లో రావడం కోసం పాకులాడుతున్నాడు ముఖ్యమంత్రి పైన %ఉ% మంత్రుల పైన మా కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వాక్యాలు చేస్తే ఈ ప్రాంతంలో మేము తిరగనియ్యమని సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి . మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న పొన్నగంటి మల్లయ్య. గూడెపు సారంగపాణి. మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్ పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. కుతాడి రాజన్న. రవి కంటి రాజు. సీనియర్ కాంగ్రెస్కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి మండ అశోక్ ఆడెపు కిరణ్ పాతకాల అనిల్ లింగారావు ఎండి సలీం పిడుగు భాగ్య లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ . కమలాకర్ సుధాకర్ కోరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దొగ్గల భాస్కర్ అశోక్ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదం
## ఇద్దరు డీఎస్పీల దుర్మరణం

**నల్గొండ :** చౌటుప్పల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఇంటెలిజెన్స్ డీఎస్యపీ చక్రధర్ రావు, మరో డీఎస్పీ శాంతా రావు దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడ్డ మరో అధికారి ప్రసాద్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయన పరిస్థితి విషమంగా వుంది. మృతులు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ ను డీ కొట్టి అవతల వైపు వైపుకు దూసుకువచ్చింది. ఎదురుగా వచ్చిన లారీ కారును కొట్టింది. ఘటనలో ఇద్దరు డీఎస్పీలు . స్పాట్ లో ప్రాణాలు విడిచారు. ఇద్దరు డీఎస్పీల మృతిపై హోంమంత్రి అనితగ్ర్భాంతి వ్యక్తం చేసారు. విధినిర్వహణలోని పోలీసులు మరణించడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు
## పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత?
### బీఆర్ఎస్ శ్రేణుల మోహరింపు....

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేశాయి. ఈ వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్ఎస్యూఐ (ఔజఐ) కార్యకర్తలు పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే అవకాశం ఉందనే సమాచారంతో కొండాపూర్లోని ఆయన నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని పసిగట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతుగా, కాంగ్రెస్ శ్రేణుల దాడిని అడ్డుకునేందుకు వారు మోహరించారు. కౌశిక్ రెడ్డి నివాసం పరిసరాల్లో పోలీసులు అదనపు బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## డిజిటల్ డిటాక్స్...
## వన్ మంత్ బ్రేక్!

**హైదరాబాద్ :** 'జబర్దస్త్' పేరు చెబితే తెలుగు ప్రేక్షకులకు ముందుగా గుర్తుకు వచ్చే సెలబ్రిటీలలో రష్మీ గౌతమ్ ఒకరు. ఆ షో యాంకరింగ్ చేయడం ద్వారా ఆవిడ చాలా పాపులర్ అయ్యారు. తన అభిప్రాయాలను సోషల్ మీడియాలో చాలా స్ఫూర్తిగా, నిర్మొహమాటంగా వెల్లడించే రష్మీ గౌతమ్, నెల రోజుల పాటు ఆ సోషల్ మీడియాకు బ్రేక్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.'హలో... నెల రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని (డిజిటల్ డిటాక్స్) నిర్ణయించుకున్నాను. వ్యక్తిగత జీవితంతో పాటు వృత్తిపరమైన అంశాలలోనూ కాస్త 'లో'లో ఉన్నాను (అనుకోనివి జరగడం వల్ల బాధ పడటం కావచ్చు). ఈ టైంలో నేను తీసుకునే నిర్ణయాలను సోషల్ మీడియా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అందుకని, బ్రేక్ తీసుకుంటున్నాను. అయితే ఒక్కటి మాత్రం ప్రామిస్ చేయగలను. మరింత శక్తివంతంగా మీ ముందుకు వస్తాను. నేను మునుపటిలా హుషారుగా ఉండటానికి నా ఎనర్జీని మళ్ళీ పొందాలి. నా మీద ఎవరి ప్రభావం ఉండకూడదు. నేను ఎప్పుడూ స్ట్రాంగ్‌గా ఉంటాను. అయితే కొన్ని విషయాలను సరి చేయాల్సిన సమయం వచ్చింది. నేను సోషల్ మీడియాకు కాస్త విరామం ఇస్తున్నా మీ ప్రేమ, అభిమానం

# బురదరో నాయన .......
# ఇది రోడ్డ లేక వారి నాట్లు వేసుకునే పొలమా ?





**బురద మయంగా ఇల్లంతకుంట మండల కేంద్రం పట్టించుకోని గ్రామపంచాయితీ అధికారి , సఫాయి సిబ్బంది**
**మండల కేద్రంలో ని అన్ని రోడ్లు బురద మయమే ..**
**రాష్ట్రంలోనే అతి పురాతణ ప్రాముఖ్యత కలిగివున్న వున్నా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణం లో వారి నాట్లు వేసుకునే పొలం లా మారింది .**
**భక్తులకు తీవ్ర ఇబ్బందులు , దేవస్థానం ప్రాంగణం మొత్తం మురికి కంపూ తో చెత్త చెదారం తో నిండిన పట్టించుకోని అధికారులు**
**అసలు మండలకేంద్రంలో అన్ని కూడళ్లలో చెత్తా తో మురికి నీటి నిల్వలతో అధ్వానంగా వున్నా పరిస్థి**
**మరి గ్రామపంచాయితీ కార్యదర్శి ఎం చేస్తున్నట్టో ? అని గ్రామా ప్రజల ఆగ్రహం .**
**వర్షాకాలం లో మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు బారిన పడ్తున్న ప్రజలు .**
**మండల కేంద్రాన్ని పట్టించుకునే నాధుడే కరువు.. మరి గ్రామపంచాయితీ అధికారి పట్టించుకోని సమస్యలను తీర్చేనా ?**
**అయోమయంలో దిన పరిస్థితిలో గ్రామా ప్రజలు**



తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి
ఇల్లంతకుంట మండల ప్రతినిధి స్పెషల్ ఫోకస్ :

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో రోజు రోజు కు అధ్మానగా మారుతున్న పరిస్థితి .వర్షాకాలం వస్తే చాలు గ్రామం మొత్తం బురద మయంగా మారె పరిస్థితి. తెలంగాణ రాష్ట్రము లోనే అతి పురాతనమైన శ్రీ సీత రామచంద్ర స్వామి దేవస్థానం ఇక్కడ వుంది . ఈ పుణ్యక్షేత్రానికి రోజు దర్శనాని కి వందల మంది భక్తులు వస్తారు . ఆలయ ప్రాంగణం మొత్తం బురదమయం తో నిండి ఉండడం వాళ్ళ భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకాక తప్పని పరిస్థితి . అధికారుల కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్న పట్టించుకోకపోయే సరికి పూర్తిగా మండల కేంద్రం మొత్తం చెత్త , గడ్డి , పిచ్చిమొల్కలు , మురికి కుంటలు బురద నిల్వలు తో మురికి కంపు దోమలతో గ్రామా ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు . కొందరు అయితే బర్రెల ( కొట్టం ) లో ని పెండ ను రోడ్ల పైకే వదిలే సరికి సీతారామ చెంద్ర స్వామి పథ ఆలయ ప్రాంగణం మొత్తం బురద మయంగా మరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కనీసం డ్రైనేజీ మోరీలు కూలిపోయి సఫాయి వాళ్ళు పట్టించుకోక ఎక్కడి అక్కడ చెత్త పేరుకుపోయి నీరు నిలిచి దోమలు తాయారు అవుతున్నయి . పంచాయతి కార్యదర్శి మాత్రం ఏమాత్రం సోయి లేకుండా వస్తున్నామా పోతున్నామా అనే ధోరణిలో వ్యవహరించాడాం వల్లనే గ్రామం ఇలా తయారయింది అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . అసలే వర్షాకాలం వచ్చిందంటే చాలు మలేరియా , డెంగ్యూ , విష జ్వరాలు లాంటి అనారోగ్య బారిన పడకుండా అధికారులు ఫ్లెక్సీలు పెడుతున్నారు , తాగి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడమే కానీ ఇక్కడ అధికారులు మాత్రం ఎక్కడ గొంగడి అక్కడే అన్నట్టు వ్యవహరించడం వెనుక కారణం ఏందో అని ఇకనన్న అధికారులు పట్టించుకోని మండల కేంద్రలో వున్నా చెత్తను మోరీలను మురుగు నీటి కుంటలను పిచ్చి మొక్కలను శుభ్రం చేసి జాగ్రత్త చెరలో భాగంగా బ్లీచింగ్ వేసి ప్రజలను అనారోగ్య బారిన పడకుండా చూస్తారో లేక మొండి చేయి చూపిస్తారో అని వేచి చూస్తున్న గ్రామా ప్రజలు .

# పాడి కౌశిక్ రెడ్డి ఖబడ్దార్ ..
# పట్టాన కాంగ్రెస్ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, రాష్ట్ర మంత్రులపై,నిరాదరణమైన అరోపణలు చేస్తే ఊరుకునేది లేదు.**

**ఎమ్మెల్సీ , టీపీసీసీ ఉపాధ్యక్షులు బల్మూర్ వెంకట్ జోలికి వస్తే హుజూరాబాద్ నియోజకవర్గంలో తిరుగనియ్యం కౌశిక్ రెడ్డి నిన్ను.**

**బల్మూర్ వెంకట్ మీ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో ఉద్యమాలు,పొరాటాలు చేసిన ప్రజా నాయకుడు**



హుజూరాబాద్ నియోజకవర్గం

ప్రభుత్వం వంద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన భయ పడక నిత్యం రాష్ట్ర ప్రజలకు . విద్యార్థులకు , నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన అన్యాయాలకు నిరంతరం వారికి న్యాయం జరిగేలా పొరాటాలు చేశాడు.అదే నువ్వు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ లో ఉంటు బి.ఆర్ఎస్ పార్టీ కి కోవర్ట్ గా మారి అమ్ముడు పోయావు.బల్మూర్ వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల గుండెళ్ళో ఉన్నాడు.అన్న అంటే నేను ఉన్న అంటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటు ఎవరికి ఏ ఆపద వచ్చినా హాస్పిటల్ అవసరాలు అయిన విద్యార్థులకు ఫీజుల విషయంలో కానీ,శుభ, అశుభ కార్యాలకు హజరౌతు నియోజకవర్గ ప్రజల మన్ననలు, ఆదరణలు పొందుతున్నాడు.బైఎన్నికలలో తెలంగాణలో బీ.ఆర్ఎ.స్ ప్రభుత్వం ఉన్నా నియోజకవర్గంలోని ఇతర పార్టీ నాయకులకు కొట్లాది రూపాయలు ఇచ్చి కొనుకున్నా,కొట్లాది రూపాయల అబివృద్ధి పనులు చేసినా నువ్వు సపోర్ట్ చేసిన బీ.ఆర్.ఎస్ అభ్యర్థిని ఎందుకు గెలిపించుకొలేక పొయారో సమాధానం చెప్పాలి.ఇంక సిగ్గు లేకుండా మా బల్మూర్ వెంకట్ గారిని పదె పదే ఓట్లు తక్కువ వచ్చాయి అని విమర్శించే స్థాయి నీది కాదు గుర్తు పెట్టుకో పాడి కౌశిక్ రెడ్డీ .మొన్న మూడు రోజుల క్రితం బల్మూర్ వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గానికి సుడి గాలి పర్యటనకు వస్తే నియోజకవర్గ ప్రజల నుండి వచ్చిన ఆదరణను చూశావు కదా. గత ఏడు నెలల క్రితం జరిగిన జనరల్ ఎన్నికలలో నువ్వు ఎంత దిగజారి పోయి బార్యను, చిన్న అమ్మాయి నీ కూతురు ను ఎన్నికల్లో ప్రచారం చేయించిన నీచ రాజకీయ చరిత్ర నీది.బార్య, కూతురును ఓటర్ల కాళ్ళు మొక్కించి ఓట్లు వేయకపోతే మా కుటుంబం శవయాత్ర చూస్తారని ప్రచారం చేసుకొని సానుభూతితో గెలిచి ఇప్పుడు నీ నీచ బుద్ధి,నీచ రాజకీయాలు,నీ అసలు రూపం చూపిస్తున్నావు.బల్మూర్ వెంకట్ బై ఎన్నికలలో ఓడి పోయిన కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నాడు.నీకు దమ్ము, ధైర్యం ఉంటే ఇప్పుడు నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చెయ్యి.నీ పిచ్చి చేష్టలు,నీ వెకిలి చేష్టలతో నీమీద నియోజకవర్గ ప్రజలకు నమ్మకం, విశ్వాసం పోయింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా, జీర్ణించుకోలేక ప్రచారం చేస్తున్నావు.కేసిర్, కేటిఆర్ ల మెప్పు పొందటానికి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ని, బదనాం చేయాలని చూస్తున్నావు.నీ అబద్ధాల దొంగ మాటలు నమ్మే పరిస్థితిలో ఎవరు లేరు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుంటే ఈ బీ.ఆర్.ఎస్ నాయకులు ఫోన్ ట్యాపింగ్ కొత్త నాటకం తెరలేపుతున్నారు.కౌశిరెడ్డి నీకు నియోజకవర్గ ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారు.నీకు డిపాజిట్ కూడా దక్కదు. నీ నిరాదరణమైన అనుచిత వ్యాఖ్యలను వెనుకకు తీసుకుని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలపై చులకనగా మాట్లాడుతున్నావు వారి కాళ్ళు మొక్కి క్షమాపణ చెప్పాలి.లేదంటే రాష్ట్ర ప్రజలు , మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సలీం పాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,గొట్టే ప్రభుదాస్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,అకినపెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# గోదావరిఖనికి ఎక్స్ ప్రెస్ బస్సులను పునరుద్ధరించాలి

**సూపర్ లగ్జరీ బస్సు లను రద్దు చేయాలి**

**ఉచిత బస్ సౌకర్యాన్ని పక్కదారి పట్టిస్తున్న మేనేజర్**

**ఐద్వా ఆధ్వర్యంలో డియం కు వినతి పత్రం**

మణుగూరు, జులై 26 తొలిఅడుగు:



మణుగూరు నుండి గోదావరిఖని వరకు ఎక్స్ ప్రెస్ బస్సులను నడిపించాలని ఐద్వా నాయకులు పిట్టల నాగమణి ఐద్వా మండల కార్యదర్శి తోట పద్మ డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు డిపో మేనేజర్ కే.శ్యాంసుందర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐద్వా నాయకులు విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మణుగూరు ఏరియా నుండి గోదావరిఖని వరకు రెండు ఎక్స్ ప్రెస్ బస్సులను రద్దుచేసి సూపర్ లగ్జరీ బస్సులను నడిపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా పథకం మహాలక్ష్మి నీ డిపో మేనేజర్ పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. బస్సులను రద్దు చేయడం వలన మహిళలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి ప్రాంతాల మధ్య రాకపోకలు అధికంగా ఉండడం కారణంగా మహిళలు ప్రయాణిస్తున్న ఈ మార్గంలో ఎక్స్ ప్రెస్ బస్సులను రద్దు చేయడం సరైంది కాదన్నారు. గోదావరిఖనికి నడిపే సూపర్ లగ్జరీ బస్సులను రద్దు చేయాలని కోరారు. ఎక్స్ ప్రెస్ బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో విశాఖపట్నం కు మూడు సర్వీసులు నడిచేవని అన్నారు వాటిని పూర్తిగా రద్దు చేయడం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని విశాఖపట్నం బస్సులు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కోండ్రు గౌరీ, బండారు సారిక, సిఐటియు ప్రజా సంఘాల నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, బొల్లం రాజు, సున్నం మల్లేష్, గుర్రం నరసయ్య అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తాటి ప్రమాదాలకు గురై మరణించిన, శాశ్వత వికలాంగులైన బాధితులకు

# ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి**

జనగామ,జులై 26 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక



చేర్యాల పట్టణం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గీత కార్మికులకు చనిపోయిన, శాశ్వత వికలాంగులు ఐన వారికి ?10 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణం ప్రభుత్వం ఏర్పాటైన నుండి నేటి వరకు తాటి ప్రమాదాలకు గురై మరణించిన శాశ్వత వికలాంగులైన బాధ్యత కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చి హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు ఈరోజు కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ కేజికేఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్ పట్టణ కార్యదర్శి పచ్చిమడ్ల రాములు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో చేర్యాల పట్టణంలో తాటి ప్రమాదానికి గురైన బురగోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది.వారి ఇంటి వద్ద ఉన్న దీన స్థితిని చూసి వారి వెంట వచ్చిన వారందరూ తీవ్రమైన ఆవేదనకు గురి కావడం జరిగింది.గత నెల 15వ తేదీన తాటి ప్రమాదానికి గురై తీవ్రమైన గాయాలయి పక్కటి ఎముకలు విరిగి ఊపిరితిత్తులకు గుచ్చుకొని అలాగే వెన్నుముక పూర్తిగా డ్యామేజ్ అయ్యి హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో వైద్యం చేయించుకుని ఆపరేషన్ పూర్తికాక చేతిలో డబ్బులు లేక దీనస్థితిలో మంచానికే పరిమితమై అవస్థ పడుతున్న వారిని చూసి పరామర్శించి ఆవేదన వ్యక్తం చేశారు.సందర్భంగా బూడిది గోపి మాట్లాడుతూ బురగోని శ్రీనివాస్ కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు ఉండడానికి నిల్వ నీడ కూడా లేదని తక్షణం కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇంటి రుణం మంజూరు చేసి ప్రత్యేకమైన చొరవ తీసుకొని ప్రభుత్వమే పూర్తిగా నిర్మాణం చేసి ఇవ్వాలని అలాగే తక్షణం మెరుగైన వైద్యం అందించడం కోసం కృషి చేయాలని తక్షణం10 లక్షల రూపాయల ఎక్స్ గ్రెషియ కూడా అందించి బాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు


దీనితోపాటు కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కూరెల్ల యాదగిరి కుమారుడు కూరెల్ల తిరుపతి కామెర్ల వ్యాధితో తీవ్రమైన లివర్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ చావు బతుకుల మధ్య ఉన్నాడు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లల ఉన్నత చదువులకు అలాగే కుటుంబ పోషణకు పెద్దదిక్కు శ్రీనివాసు తీవ్ర అనారోగ్యంతో మరణించే పరిస్థితులు ఉన్నాయని అందుకోసం వారి కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజికేఎస్ చేర్యాల పట్టణ సొసైటీ అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ధిరాములు, కేజికేఎస్ కొమురవెల్లి మండల అధ్యక్షుడు తాళ్ళపల్లి రాజు గౌడ్, సీనియర్ నాయకులు పచిమట్ల వెంకటయ్య గుడాల, బో%శీ%గోని భాస్కర్ ,రాజయ్య పచ్చిమడ్ల కృష్ణమూర్తి, నేరెళ్ల నరేష్, బండి శ్రీనివాస్ పచ్చిమట్ల మహేందర్ బురగోని శ్రీనివాస్, పచ్చిమడ్ల సత్తయ్య, తదితరులు, కొయ్యడ నరేష్, గుడాల నర్సయ్య,నర్సింలు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం జనగామ ఆధ్వర్యంలో

# ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్

జనగామ,జులై 26 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక

బీజేవైఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి అధ్యక్షాతన కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు రిటైర్డ్ ఆర్మీ కల్నాల్ డా బిక్షపతి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటుందాని అన్నారు, భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు దేశం మొత్తం నివాళులర్పిస్తుందాని ఈ రోజున మన జాతి గౌరవం కోసం పోరాడిన వీరులకు నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయం ప్రాముఖ్యతను యుద్ధాన్ని ఆవిష్కరించిన సంఘటనలను ప్రతిబింబిద్దాని ఈ సందర్భంగా తెలిపారు ఆనాటి పరిస్థితులను వివరిస్తూ జమ్మూ, కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో భారత నియంత్రణలో ఉన్న భూభాగంలోకి పాకిస్తానీ దళాల చొరబాటు కార్గిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేసిన 1999 వేసవి అది. శత్రు దళాల దాడికి ప్రతీకారంగా చొరబాటుదారులను వెనక్కి నెట్టి, వ్యూహాత్మక స్థానాలను తిరిగి పొందేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్ ' ప్రారంభించిందాని. దాదాపు 3 నెలల యుద్ధం తర్వాత జూలై 26, 1999 నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటుదారులను విజయవంతంగా తరిమికొట్టాయని అప్పటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని 'కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటోందాని వక్తలు తెలిపారు, అంతేకాకుండా కార్గిల్ వీరుల త్యాగలను మరియు ధీరత్వాన్ని దేశం, దేశ ప్రజలు స్మరించుకుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో



బీజేవైఎం నాయకులు విజయ్, దడిగే రవి, చింతకింది సంతోష్, ఊళ్లేంగుల రాజు, రాఫ్తార్ సింగ్, శ్రీకాంత్, పవన్, చందు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలి



జనగామ,జులై 26 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక

బోన కొల్లూరు గ్రామం లో క్లస్టర్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఈరోజు జనగామ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బోన కొల్లూరు గ్రామం బచ్చన్నపేట మండల క్లస్టర్ ఇంచార్జ్ లు ధర్మపురి శ్రీనివాస్ ఉడుగుల నర్సింహులు బిజ్జాల నవీన్ గుప్తా యాకూబ్ పాషా క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పార్టీకి పనిచేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హనుమంత్ అన్న జోలికి వస్తే ఖబర్దార్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మరియు మాజీ మైనంపల్లి హనుమంతరావు గారిని ఉద్దేశించి అమర్యాదగా మాట్లాడుతే చూస్తూ ఊకోము అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. టిఆర్ఎస్ నాయకులు శంబిపూర్ రాజు, కౌశిక్ రెడ్డిలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి లేకుంటే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని బట్టలూడదీసి కొట్టే రోజులు వస్తాయి ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈరోజు కొండపాక మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజలకు చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక మతిభ్రమించి %దీ=హా% నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను నమ్మించి ఓట్లు వేపించుకున్న %ఖజ=% నేటికి 18 ఏళ్లు గడుస్తున్నా పత్తకు లేకుండా పోయిండని తెద్దేవచ్చేసారు. అలాంటప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో %దీ=హా% పార్టీ నుంచి అభ్యర్థులను పోటీలో నిలపకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంపల పల్లి శ్రావణ్ కుమార్, %×చీఖజ% జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ నర్సింగరావు, తిమ్మారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంచెం రవి,మరియు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగరాజు కిషన్ సంజీవులు పాల్గొన్నారు

## అదితిసాయి పుట్టినరోజు సందర్భంగా అతిథి స్వగృహంలో అన్నదాన కార్యక్రమం



జనగామ

జనగామ పట్టణానికి చెందిన అదితిసాయి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లితండ్రులు ప్రణయశ్రీ శ్రావణ్ కుమార్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసరమడ్లలోని అతిథి స్వగృహం చిన్న పిల్లల ఆశ్రమంలో చిన్నారుల మధ్య కేక్ కటింగ్ చేసి,అన్నదాన కార్యక్రమం,మరియు అరటిపండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అదితిసాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి తల్లితండ్రులకు అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీమ్ సభ్యులకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మద్దెల కార్తిక్,మహమ్మద్ అఫ్రోజ్,గాజులపాటి మోక్షజ్ఞ,సాయిసోమనాథ్,మరియు తదితరులు పాల్గొన్నారు

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# రేపు రాబోయేది వైయస్ జగన్మోహన్ రెడ్డి 2.0..!

**ఈనాడు తప్పు చేస్తున్న అధికారులు ,**

**కొందరు నాయకులు ఈ క్షణమే స్పెషల్ ఫ్లైట్ బుక్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

**చంద్రబాబు మోసాల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.**

**హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం.**

**నమ్మించి మోసాగించడం చంద్రబాబు నైజం.**

**జగనన్న రాజ్యం మళ్లీ వస్తేనే పేదల కష్టాలు తీరుతాయి.**

**కోనసీమ జిల్లా వైకాపా ఇన్చార్జ్ చిర్ల జగ్గిరెడ్డి.**



తొలి అడుగు దినపత్రిక బీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఆలమూరు.

ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంకు సంబంధించి బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై వైకాపా మండల అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు అధ్యక్షతన మండల కేంద్రమైన ఆలమూరు శ్రీ వినాయక కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్సీపి మండల సమావేశంలో చిర్ల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, 20 లక్షల ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయలేదన్నారు. చంద్రబాబు పాలనతో ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత...? చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో గుర్తుకు తెస్తూ అనే కార్యక్రమాన్ని మండల పరిధిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజాగళం, సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయన్నారు అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయన్నారు. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత..? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత..? అనేది కూడా తెలుస్తుందన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేఖత వచ్చిందని అన్నారు. సపరిపాలనలో తొలి అడుగు అంటూ టిడిపి చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సురుకైన కార్యకర్తలతో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి, మండల పరిశీలుకు సిరిపురం శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, నెక్కింటి వెంకటరాయుడు, ఎన్ లావణ్య కుమార్ రాజా, గుణ్ణం రాంబాబు, నామాల శ్రీనివాసు, యనమదల నాగేశ్వరరావు, ఎన్ నాగమోహన్ రెడ్డి, ఎస్.కె షరీఫ్, ఆకుల పండు, కుడుపూడి శ్రీనివాసు, నెక్కింటి సూర్య ప్రకాష్ రావు, యు సుందర విజయం, తోరాటి రాంబాబు, బుడ్డిగ చిన్న, దొండపాటి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లారీ కింద ఇరుక్కున్న బీటెక్ స్టూడెంట్..**

**కంటతడి పెట్టిస్తున్న ఘటన..**

**అంకుల్ నన్ను కాపాడండి ప్లీజ్ అంటూ కొన ఊపిరితో తల్లికి ఫోన్..**


**బైక్ పై వెళ్తున్న తండ్రి కూతురు దుర్మరణం..**

తొలి అడుగు షాద్ నగర్ :

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో కూతుర్ని బస్సు ఎక్కించేందుకు తండ్రి తన ద్విచక్ర వాహనంపై తీసుకు వెళుతూ ఉండగా వారిని ట్యాంకర్ ఢీ కొట్టింది.. దీంతో అక్కడికక్కడే తండ్రి మచ్చేందర్ మృతి చెందాడు. ఆ తర్వాత కూతురు కూడా దుర్మరణం పాలయ్యింది.. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పోలీసులకు లొంగిపోయాడు.. భారీ వర్షాలు వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజలను హడలెత్తిస్తున్నాయి.. బిటెక్ చదువుతున్న తన కూతుర్ని కాలేజీ బస్సు ఎక్కించడానికి తీసుకు వెళుతుండగా ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. మైత్రి



వర్ధమాన్ కళాశాలలో చదువుతుంది ఈ యాక్సిడెంట్ ఘటన స్థానికులను కూడా కన్నతడి పట్టించేలా ఉంది... చనిపోయేటప్పుడు మైత్రి లారీ టైర్ల మధ్యలో ఇరుకు పోయి కాపాడండి అంటూ చేసిన ఆర్తనాధాలు స్థానికులు కూడా కడతడి పెట్టించాల్సి వచ్చింది.. ప్రమాదం జరిగిన వెంటనే తన మొబైల్ తీసి ఓ వ్యక్తి తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా ప్రాధేయపడింది.. గుండె తరుక్కుపోయే ఈ దృశ్యం




స్థానికులు కంటతడి పెట్టారు అదే సమయంలో మైత్రి స్నేహితురాలు కూడా ఫోన్ చేయడంతో అసలు విషయం తనకు చెప్పారు. దీంతో ఆమె బంధువులు బంధువులకు సమాచారం అందజేశారు మృతితో పోరాడుతూ మైత్రి కూడా మరణించింది లారీ డ్రైవర్ పోలీసులు అదుపులో ఉన్నారు..కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## ఎంపీ డీకే అరుణ ఫ్లెక్సీల చింపివేత

**తిమ్మాపూర్ చౌరస్తాపై పెట్టిన ఫ్లెక్సీలను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న బిజెపి కార్యకర్తలు**

తొలి అడుగు షాద్ నగర్ :



పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు బిజెపి నాయకురాలు డీకే అరుణ ఫ్లెక్సీలను రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారు. దీంతో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మండలం తిమ్మాపూర్ నియోజకవర్గ ముఖ కేంద్రం వద్ద రాత్రి బిజెపి కార్యకర్తలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రాక సందర్భంగా ఫ్లెక్సీలు కట్టారు. ఈ ఫ్లెక్సీలలో కొన్నింటిని చింపి చిందరవందరగా పడేయడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా భారతీయ జనతా పార్టీని ఎదుర్కోలేక ఇలాంటి దొంగచాటు పనులు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు..

## రైతులను తప్పుదోవ పట్టేలా వ్యవహరించకండి..

**యూరియా కొరత పై షాద్ నగర్ మార్కెట్ కమిటీ స్పష్టీకరణ కరుణాకర్ స్పష్టీకరణ**

తొలి అడుగు షాద్ నగర్ :



కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టేలా వ్యవహరిస్తున్నారని, రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని,యూరియా సరిపడా యూరియా ఉందని వెల్లడించారు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్...కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంత లా వ్యవహారిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే శంకర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని మాట్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు.రైతులకు కావాల్సిన యూరియా ఉందన్నారు. కేశంపేట, కొత్తపేట, తొమ్మిది రేకుల గ్రామాలలో రైతులకు కావాల్సిన యూరియా నిలువలు ఉన్నాయన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి కావాల్సిన యూరియాను తెచ్చుకోవాలన్నారు..

## ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందచేసిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



మర్కూక్ మండల్

పాములపర్తి గ్రామం ఇల్లు లేని నిరుపేదలకు సాయంగా పేదలకు వరం అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద ప్రజలకు ఎల్లవేళలా ఆదుకుంటుందని తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి ఈ రోజు బొడ్డు గౌతమి బాలకృష్ణ గారికి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందిలి పాల్గొన్నవారు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ ,కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్ పద్మ నర్సింలు,గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్,లక్ష్మణ్,రమేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

## గానుగుపహాడ్ చిటకోడూరు వంతెనలు నిర్మించాలి




జనగామ,జులై 26 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక

జనగామ జిల్లా కేంద్రంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి ఈ నెల 28 వ తారీఖు జనగామ కలెక్టర్ కార్యాలయం వద్ద గానుగుపహాడ్ చిటకుడూర్ బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో చేసే రిలే నిరాహారదీక్షల ను విజయవంతం చేయాలి అని అన్నారు గతం లో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన గానుగుపహాడ్ వంతెన పనులు సగం లో ఆగిపోయినాయి అని చిటకోడూరు వంతెన పనులు ప్రారంభం చేయాలి అని అన్నారు.గానుగుపహాడ్ వంతెన వద్ద గతం లో కార్ ప్రమాదం మరియు లారీ ల ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం స్పందించడం లేదు అని ఇప్పటికీ అయినా నిర్మించాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్,పండుగ నరేష్,గొంగళ్ళ కుమార్,పులి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత జాజాల బాలయ్య ని సన్మానించిన యాకుబ్ పాషా

జనగామ,జులై 26 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక



తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఇండియన్ కల్చర్ నేతృత్వంలో నిర్వహించిన శ్రీ నందమూరి తారక రామారావు పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాల2025 సందర్భంగా నంది అవార్డును అందుకున్న మన జనగామ ముద్దుబిడ్డ పంబాల కళా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న మద్దూరు మండలం లద్నూరు గ్రామానికి చెందిన కళాకారుడు జాజాల బాలయ్య కి జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించి వారు ఇంకా ఉన్నత స్థాయిలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు

## తమ్మిశెట్టి మల్లికార్జున కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

జనగామ,జులై 26 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక



రోజున జనగామ శాసనసభ్యులు పెద్దలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి తమ్మిశెట్టి మల్లికార్జున్ పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృగానికి వెళ్లి శాలువాతో పుట్టినరోజు శు భాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్తా బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింలు బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా పాల్గొన్నారు

## సీఐ రవికుమార్‌కు ఘన సన్మానం

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లారీ అసోసియేషన్**




సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వి.రవికుమార్ ను శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లారీ యూనియన్ అసోసియేషన్ వారు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు జహంగీర్ భాయ్, ఉపాధ్యక్షులు మామిడాల స్వామి, నరేందర్, మహమ్మద్ మోసిన్, చరణ్, బాలు, కలీం, రాజు, షాదుల్లా, యాదగిరి, కర్ణాకర్, కర్ణాకర్, శ్రీకాంత్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరం..

**వర్షాకాలంలో వాహనాలు నడిపే వారు అప్రమత్తంగా ఉండాలని సూచన..**
**ప్రముఖ న్యాయవాది కాశి రెడ్డి గూడా తొలి సర్పంచ్ దీనా శంకర్ యాదవ్..**

తొలి అడుగు షాద్ నగర్ :



షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరమని, మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రముఖ న్యాయవాది కాశి రెడ్డి గూడా తొలి సర్పంచ్ దీనా శంకర్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. కూతురుని కళాశాలకు పంపేందుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ తరహా ఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోవద్దని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన తండ్రి, కూతురు ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా వాహనాలను నెమ్మదిగా నడపాలని కోరారు..

## రామన్నపాలెం దారేది



దేవీపట్నం మండలం. తొలి అడుగు

మండలంలో శరభవరం పంచాయతీ రామన్నపాలెం వెళ్లాలంటే రహదారి కొరత ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు పాలిస్తున్న గ్రామంలోకెళ్లే రహదారి మాత్రం బురద మాయంగా ఉంది. వర్షం పడితే చాలు దారి మొత్తం అయోమయంగా ఉంటుంది. గ్రామం ఎలా ఉంది అన్న విషయం పక్కన పెడితే గ్రామంలోకి వెళ్లడానికి సరైన రహదారి లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధించిన శాఖ అధికారులు స్పందించి రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## హుజురాబాద్ ఏసీపీ మాధవి గారి కుటుంబాన్ని పరామర్శించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

తొలి అడుగు ప్రతినిధి వినయ్
ఇల్లంతకుంట మండలం



హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్ %ఋఞా% జిధుల మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా ఈ రోజు కరీంనగర్ లో నివాసం కు వెళ్లి మాధవి కుటుంబాన్ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, %వీణ% లాల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరారి లో పంచాయతీ సెక్రెటరీ..

**లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన కొత్తూరు మండలం ఇనుముల నర్వ గ్రామపంచాయతీ సెక్రెటరీ..**

తొలి అడుగు షాద్ నగర్ :



ఏసీబీకి దమ్కీ ఇచ్చిన పంచాయతీ సెక్రటరీ.. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ చిక్కినట్టే చిక్కి కారులో పరార్ తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఏసీబీ లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది ఏసీబీ. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు.లేటెస్ట్ గా జులై 25న రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇమ్మల్ నర్వ పంచాయతీ కార్యదర్శి కె. సురేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కినట్టే చిక్కి తప్పించుకున్నాడు. ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన నోటీసుల విషయంలో రూ.లక్ష లంచం డిమాండ్ చేశాడు పంచాయతీ సెక్రటరీ సురేందర్. ఇందులో భాగంగా రూ. 50 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ తో శంషాబాద్ లోని ఓ హెూటల్ దగ్గర రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కాడు పంచాయతీ సెక్రటరీ సురేందర్ .అయితే ఏసీబీకి చిక్కినట్టే చిక్కిన సురేందర్ హెూటల్ నుంచి కారులో పరారయ్యాడు. కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏసీబీ అన్ని శాఖలను జల్లెడ పడ్తున్నది. లంచగొండుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తున్నది. ఏడు నెలల్లో ఏకంగా 142 కేసులు నమోదు చేసింది. 145 మంది అవినీతి అధికారులను పట్టుకున్నది. కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్? ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హెూదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్?ఫ్రీ నంబర్?ను, వాట్సాప్? నంబర్?ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు...

# కమలాపూర్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి జీవితంలో మరిచిపోలేని అవమానం









**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బొమ్మ గాడిద మీద పెట్టి ఉరేగింపు**
**కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

తొలి అడుగు ప్రతినిధి కమలాపూర్ మండలం శ్రీకాంత్

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో , హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తెలంగాణ భవన్ లో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ ఫోన్ టాపింగ్ అంశాన్ని ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు చేసినందుకు... హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని ,. కౌశిక్ రెడ్డి ఫోటో ని గాడిదకి తగిలించి ఊరేగిస్తూ నిరసన తెలుపుతూ మరోసారి ఇలాంటి తప్పడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదుపులో పెట్టుకోకుంటే ఇక మీదట గ్రామాలలో తిరుగనసీయం కౌశిక్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరిస్తూ. దిష్టి బొమ్మ తగలబెట్టిన కమలాపూర్ మండల నాయకులు , బేషరత్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పకపోతే. నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని హెచ్చరించడం జరిగింది, ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిరెడ్డి పై వెంటనే కేసు ఫైల్ చేయాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్లో.ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే కేసు బుక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మౌటం కుమారస్వామి , మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, మాట్ల రమేష్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాహుల్ ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు గాలిబ్ నవీన్ , ఆడెపు శ్రీకాంత్ , మొగిలి జల శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రాజి రెడ్డి, పుల్లూరు శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, కెత్తే రవి, ధర్మల సదానందం , కంభంపాటి ప్రసాద్ ,రామచందర్,వాసాల శ్రీనివాస్, మనీష్, పుల్ల శోభన్ ,బండి కుమారస్వామి,మారేపల్లి మహేష్, రాజ్ కుమార్ , సుభాష్ , కనకరత్నం,దేవేందర్ ,మొండిద్దుల నాగరాజు, తాటిపాముల రాములు , రమణారెడ్డి ,గణేష్, సత్యపాల్, తోట శంకరయ్య, వోల్లాల శ్రీనివాస్ ,పైసా శరత్, తాళ్లపల్లి గణేష్, కనకరత్నం, జక్కుల రాజు, వంగ రామకృష్ణ, గంద్రకోట రఘుపతి, ఇస్తారి, అనిల్, పాకరాజు, పాక చంద్రమౌళి, పాక అనిల్, భాష బోయిన రమేష్, ఎర్ర గొల్ల అనిల్, గోల్కొండ సదానందం, బండి కుమార్ స్వామి, కొత్తపల్లి రాజు, పూజారి రమేష్, మేకల అనిల్, కొలుగూరి కుమార్, పెరమళ్ళ పరశురామ్ గౌడ్, శనిగరపు రమేష్, పుల్ల సునీల్ , అంకర్ అశోక్ సమ్మిరెడ్డి, సుదర్శన్, సమ్మిరెడ్డి, శివానందం, కృష్ణమూర్తి, తక్కలపల్లి అశోక్ రావు మార్కెట్ డైరెక్టర్లు కెత్తే విజేందర్,ఆకినపల్లి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆడపు విజయ, ఒగ్గోజు రజిత తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు %డ% అనుబంధ సంఘాల నాయకులు %డ% యూత్ కాంగ్రెస్ %డచీూఖ×% నాయకులు పాల్గొనడం జరిగింది

# సర్వసభ్య సమావేశం

తొలి అడుగు రంపచోడవరం, జూలై 26 :



రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి వచ్చిన రోగులను వెంటనే స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి కారం శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన సర్వసభ్య సమావేశం రంపచోడవరం మండల అధ్యక్షులు శ్రీమతి బంధం శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం మండల అధ్యక్షురాలు శ్రీమతి బంధం శ్రీదేవి మాట్లాడుతూ ఏజెన్సీ మారుమూల గ్రామాల నుండి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు ఏరియా ఆసుపత్రిలో అందించాలని ఆమె అన్నారు. రంపచోడవరం మండలంలోని భూ సమస్యలు, వివిధ రకాలైన సర్టిఫికెట్ల సమస్యలు రెవిన్యూ శాఖ ద్వారా పరిష్కరించాలని ఆమె అన్నారు. మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి క్వాలిటీ విద్యను అందించాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం పక్కగా అమలు చేయాలని ఆమె అన్నారు. మండలంలో త్రాగునీటి సమస్యలు ఎక్కడున్నా వెంట వెంటనే పరిష్కరించాలని ఆమె అన్నారు. మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశానికి గతంలోని సమస్యల పరిష్కారానికి సంబంధించిన వివరాలతో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సమావేశానికి రావాలని ఆమె అన్నారు. రంపచోడవరం జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి పండ వెంకటలక్ష్మి మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఈ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె అన్నారు. మండలంలోని వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు ఎప్పటికప్పుడు అందజేయాలని ఆమె అన్నారు.
ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పండ కుమారి, ఎంపీటీసీ సభ్యులు ఉలవల లక్ష్మి, కుంజం వంశీ, తుర్రం వెంకటేశ్వర్లు, పండమ్మ, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజావలి ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజుబాబు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రామ తులసి,ఎంపీడీవో ఆఫీస్ ఏవో పి. జయంతి,డిప్యూటీ తాసిల్దార్ జిలాని,ఉపాధి హామీ పథకం ఎపిడి బి.సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి , ఏ పి ఎం జి. కిషోర్,విశ్వనాథం, పంచాయతీరాజ్ డిఇ పి.వెంకటరమణ, ఏఈలు శ్రీనివాసరావు వంశి, సర్పంచులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

### ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

# సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన

బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన పెడుతున్న అక్రమకేసులపైనా నిరసన.
సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న క్రమంలో పోలీసులకు నాయకులకు తీవ్ర తోపులాట .
పోలీసుల తోపులాటలో ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేష్ కుడి చేతికి గాయం .
తెలంగాణ రాష్ట్ర ప్రజల ను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న తీరును ఎప్పటికప్పుడు మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎండగట్టి ప్రశ్నిస్తే అక్రమ కేసుల .
ఇది ప్రజా ప్రభుత్వంమా లేక ప్రజలను ముంచే ప్రభుత్వం మా ?
ప్రశ్నిచే ఒక్క గొంతును నొక్కుతారేమో కానీ కోట్ల గొంతులు పుట్టుకస్థాయి .
మాజీ ఎంపీపీ పావని వెంకటేష్ , మాజీ మార్కెట్ చెర్మన్ పోళ్నేని సత్యనారాయణ





**తొలిఅడుగు ప్రతినిధి**
**హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్: ( అఖిల్ )**

ఇల్లందకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేష్ జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు . ఎంపీపీ వెంకటేష్ , మాజీ మార్కెట్ చెర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులపై అసత్యపు ఆరోపనాలు చేస్తూ కేసులు పెట్టడం జరుగుతుందని ఎలాంటి కేసులకు భయపడకుండా ప్రభుత్వంపై తిరగబడుతున్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి రైతులకు ఇటు ప్రజలకు వెన్నుదన్నుగా ఉండి పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి పైన ఆరోపణ చేస్తున్నాడని కుట్రలు పన్నీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మలు దాహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తూ ఈరోజు ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుపడ్డారు కానీ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెకండ్ గ్రాఫ్ కు హామీ ఇచ్చిన 500 బోనస్ ఇప్పటివరకు ఇవ్వలేదని మీరు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుండగా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని సత్యనారాయణ రావు అన్నారు ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎప్పటికప్పుడు ప్రశ్నించుకుంటు ఉంటామని ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండుకుంటూ వారికి న్యాయం కోసం పోరాటం చేస్తామని అన్నారు .

## నీచపు ఆరోపణలు కాదు,సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు - వొడితల ప్రణవ్..

ఇక నుండి కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి.
మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటు.
ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే..
హుజూరాబాద్ లో ఎమ్మెల్యే పదవి వదిలేసి హైదరాబాద్ లో వాచ్ మెన్ పని చేస్తున్నావా?
జమ్మికుంట , కమలాపూర్ పట్టణల లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
హుజురాబాద్ నియోజకవర్గం లో ఎక్కడికి అక్కడ కౌశిక్ రెడ్డిని తిరగనివ్వకుండా అడ్డుకుంటాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు .




**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అఖిల్ :**

మహిళలను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ అన్నారు.కౌశిక్ రెడ్డి ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇకపై కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి గా నామకరణం చేస్తున్నామని అన్నారు.హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని,హుజూరాబాద్ నియోజకవర్గాన్నీ గాలికి వదిలేసి హైదరాబాద్ అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ పని చేస్తున్నాడని,ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని,ఈ విషయంపై ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ




నాయకులు చూపెట్టామని గుర్తు చేశారు.ఫోన్ టాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని కావాలంటే మీ నాయకులను అడిగితే తెలుస్తుందని ప్రణవ్ అన్నారు.తన పేరు కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జమ్మికుంట పట్టణంలో లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులూ , పొనగంటి మల్లయ్య,దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ పట్టాన అధ్యక్షులు సుంకరి రమేష్ పార్టీ సీనియర్ నాయకులూ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# జమ్మికుంట రూరల్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**మోదీ కానుకగాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ...**

**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం :**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట రూరల్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్




విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్ ,మండల కార్యదర్శి సమ్మయ్య , ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు ,రవి, శ్రీను, రాకేష్ , అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య సార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో గాల్లో ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి




**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి:అఖిల్**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి వెళ్లే ప్రధాన దారి ఐఓసీ పెట్రోల్ పంప్ మూల మలుపుపై గల కరెంటు స్తంభానికి బిగించిన విద్యుత్ మీటర్ పైకప్పు గత కొద్ది కాలంగా లేకపోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి అర్థం అవుతుంది . అసలే వర్షాకాలం ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతంలో విద్యుత్ స్తంభాలకు బిగించిన మీటర్లకు పైకప్పు లేకపోవడంతో స్థానిక ప్రజలు, బాటసారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలంలో స్తంభాలను తాకితేనే కరెంటు సరఫరా అయి ప్రమాదాలు జరుగుతాయని విద్యుత్ అధికారులు చెబుతున్నప్పటికీ ఇలాంటి రక్షణ కవచం లేని విద్యుత్ మీటర్లను గమనించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. ఇలాంటి ప్రమాదకర విద్యుత్ స్థంబాల వలన ప్రజల ప్రాణాలు గాల్లో దీపాలైపోతున్నాయని వెంటనే తగ్గైనా చర్యలు తీసుకొని పెను ప్రమాదం జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హుజురాబాద్ నియోజకవర్గంలో పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు



**హుజురాబాద్ నియోజకవర్గం:**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అసత్య ఆరోపణలతో పాటు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హుజురాబాద్ నియోజకవర్గం లో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ లలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద కక్ష సాధింపులో భాగంగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని కేసులు నమోదు చేయిస్తున్నాడని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లతోపాటు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులను వివిధ రకాల కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలకు మంచి చేయాలని అధికారం కట్టబెడితే, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తెలంగాణ అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కక్ష తీర్చుకునేందుకే ముఖ్యమంత్రి అయినట్టు ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## జమ్మికుంట మాజీ మునిసిపల్ చెర్మైన్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం .



**తొలిఅడుగు ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం:**

ఈ రోజు జమ్మికుంట బీఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది అంతరం జమ్మికుంట గాంధీ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం ... హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికమని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం గాంధీ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడారు. నిత్యం ప్రజల సమస్యల కోసం పరితపించే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కేసులు బనాయించడం సబబు కాదని, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల నాటికి ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపత్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజ్ దిలీప్, రమేష్ జానీ భాస్కర్, శ్రీను వెంకటేష్ నరేష్ రాజేష్ రవీందర్ రావు రాకేష్ కిషోర్ సలీమ్ సాయి మల్లికార్జున్ సందీప్ స...